- వీవీప్యాట్ల లెక్కింపుపై ఈసీకి సుప్రీం నోటీసు
- పెట్రో వాహనాలకు 100 శాతం స్వస్తి: గడ్కరీ
- టైప్-1 మధుమేహులకు శాకాహారమే మేలు
- లోక్‌సభ ఎన్నికల తర్వాతే కొత్త టోల్ రేట్లు
- రానున్న మూడు నెలలు భగభగలే: ఐఎండీ

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




వాణిజ్య సిలిండర్‌పై రూ.30 తగ్గింపు

ఎన్నికల వేళ కేంద్రం నిర్ణయం > 7


మంగళవారం TUESDAY 2.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 278 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

మంగళవారం, సూర్యోదయం: 6-10, సూర్యాస్తమయం: 6-29. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి రాత్రి 8-08 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ రాత్రి 10-12 వరకు. వర్జ్యం: ఉదయం 8-39 నుంచి ఉదయం 10-14 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-56 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-38 నుంచి ఉదయం 9-27 వరకు, పునర్ దుర్ముహూర్తం రాత్రి 11-09 నుంచి రాత్రి 11-55 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-05 నుంచి రాత్రి 7-39 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


కాళేశ్వరంపై సీఎం, మంత్రులు చిల్లర డ్రామాలు చేస్తున్నరు. తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు, ఉన్న నీళ్లను సముద్రంలోకి వదిలిండ్రు. నీళ్లు ఎత్తిపోసేందుకు ఏమైంది? సమ్మక్క బరాజ్‌కు ఏమైంది? దేవాదుల నీళ్లు ఎందుకు పంప్ చేస్తలేరు?

– ఆదివారం జనగామ పర్యటనలో సర్కార్‌కు కేసీఆర్ ప్రశ్న



కేసీఆర్ 'జల'క్

• పనికిరాదన్న కాళేశ్వరంలో ఉప్పొంగిన జలం




# ఉరికించిన కేసీఆర్

# ఉలిక్కిపడ్డ సర్కార్

## ఒక్కరోజు పర్యటనతో వరద, సాగర్ కాల్వలకు నీళ్లు విడుదల

- నిన్నటివరకు నీళ్లు లేనేలేవంటూ సర్కారు వాదన
- రైతులు రోడ్డెక్కినా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- బీఆర్‌ఎస్ అధినేత అడుగు బయటపెట్టగానే
- ఆగమేఘాలపై ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల
- వరద కాల్వ, సాగర్ ఎడమకాల్వలే నిదర్శనం
- మళ్లీ ఆదుకుంటున్నవి కాళేశ్వరం పంపులే
- ఈ నీళ్లు ముందే ఎందుకివ్వలేదని రైతుల ప్రశ్న
- అప్పుడే ఇస్తే వేల ఎకరాల్లో పంటలు బతికేవి
- నీటి యాజమాన్య నిర్వహణపై విమర్శల వెల్లువ

### కేసీఆర్ ఎఫెక్ట్

తన తదుపరి పర్యటన కరీంనగర్‌కే అని కేసీఆర్ చెప్పిన కొద్దిసేపటికే ఆదివారం 4.30కి బాహుబలి మోటర్ల గర్జన. ఎస్సారెస్పీ వరద కాల్వలోకి జలాల పంపింగ్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేసీఆర్ పర్యటించిన దాదాపు 24 గంటల్లోనే సోమవారం సాయంత్రం 6.15కు నాగార్జునసాగర్ ఎడమకాల్వ గేట్లు ఎత్తివేత.

ఆదివారం సాయంత్రం 6 గంటలకు వ్యవసాయ మంత్రి తుమ్మల వివరణ.

సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు కరువుపై సమీక్ష సమావేశం.

కేసీఆర్ ఎఫెక్ట్ కనిపించకుండా చేయడానికి కాంగ్రెస్ ముఖ్యనేతలు సోమవారమంతా ఆపసోపాలు పడ్డారు. మంత్రులు, నేతలు వరుసగా మీడియా సమావేశాలు నిర్వహించారు.

- 11కి సాగునీటి మంత్రి ఉత్తమ్ హైదరాబాద్‌లో
- 3 గంటలకు మంత్రి శ్రీధర్‌బాబు పెద్దపల్లిలో..
- 4 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి ఢిల్లీలో..
- 4 గంటలకు మంత్రి జూపల్లి కొల్లాపూర్‌లో..
- 4.35 ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాలలో..
- 5.10 ఎమ్మెల్యే వేముల వీరేశం నల్లగొండలో..
- 5.30 మంత్రి పొన్నం ప్రభాకర్ కోహెడలో..
- 5.35 మంత్రి కొండా సురేఖ వరంగల్‌లో..

హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): మార్చి 31 ఆదివారం ఉదయం 9 గంటలకు కేసీఆర్ బయల్దేరాడు. కరువు రైతుల గోసను తన కళ్లతో చూసేందుకు. భుజం తట్టి భరోసా చెప్పేందుకు!

జనగామ, సూర్యాపేట జిల్లాల్లో మూడు చోట్ల పర్యటన తర్వాత మధ్యాహ్నం 3.30కి ఆయన పర్యటన ముగిసింది. రైతులతో సంభాషణలో కాంగ్రెస్ సర్కారు తీరుపై రైతుల ఆగ్రహం బయటపడింది. నీళ్లున్నా ఇవ్వని, ఇవ్వలేని నిర్వాకం బట్టబయలైంది. కాంగ్రెస్ చేతకానితనం, కాళేశ్వరాన్ని వాడుకోకపోవడం వల్లే భూగర్భ జలాలు పడిపోయాయని తేటతెల్లమైంది. ఇక సూర్యాపేటలో కేసీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించడమే తరువాయి.

3.30కి కేసీఆర్ పర్యటన పూర్తయితే.. ఆ తర్వాత కేవలం గంటకు, అంటే 4.30కి... కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన, కరీంనగర్ జిల్లా రామడుగు మండలం శ్రీరాములపల్లె వద్ద ఉన్న గాయత్రి పంప్‌హౌజ్‌లోని > 11వ పేజీలో



### కోడ్ ఉండగా రుణ మాఫీ ఎట్ల చేస్తం?

> 10

ఉత్తమ్ కొత్త మెలిక



### పంట సాగు చేసిన వారికే రైతు బంధు!

> 10

తుమ్మల తేటతెల్లం

### రూ.500 బోనస్ ఎప్పుడిస్తరు?

- వానకాలం పోయి యాసంగి వచ్చినా..
- వడ్లకు బోనస్‌పై ప్రకటన చేయని కాంగ్రెస్
- సర్కార్ హ్యాండిచ్చిందంటున్న అన్నదాతలు
- ఈ సీజన్‌లో రైతులకు రూ.3,750 కోట్ల నష్టం

అన్నదాతల పక్షాన బీఆర్‌ఎస్ పోరుబాట > 2


నేడు కలెక్టర్లకు వినతులు

6న రైతు నిరసన దీక్షలు



### వన్ వెహికిల్.. వన్ ఫాస్టాగ్

సోమవారం నుంచే అమల్లోకి వచ్చిన కొత్త నిబంధన > 7



### గోల్డ్ రష్

- బంగారం.. ఆల్‌టైమ్ హై
- తులం ధర రూ.68,420
- ఒక్కరోజే రూ.1,070 వృద్ధి
- ఫ్యూచర్ మార్కెట్లోనూ సరికొత్త రికార్డులు > 14

ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

### వాయిదా

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జూన్ 2కు మార్చిన ఈసీ > 10



నల్లగొండ జిల్లా ముషంపల్లిలో రైతు గన్నెబోయిన మల్లయ్యతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి తదితరులు

## కేసీఆర్‌తోనే బుక్కెడు బువ్వ

- ఆయన పక్కకు జరగంగనే అన్నీ బంద్జైనయ్
- పొలం ఎండిపోయింది.. అప్పే మిగిలింది
- కొడుకు పోయిండు.. పిల్లలను ఎట్ల సాదాలె?
- గోడు చెప్పకుంటూ విలపించిన మల్లయ్య
- అండగా ఉంటామన్న కేటీఆర్.. లక్ష సాయం
- ముషంపల్లి రైతుకు మాజీ మంత్రి పరామర్శ

కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపించాలని ప్రభుత్వం నాటకాలు ఆడింది. నిన్నటి కేసీఆర్ పర్యటనతో ఎల్లంపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోసి కరీంనగర్‌కి వదిలారు. ఈ పని ముందే చేసి ఉంటే కరువు ఉండేది కాదు.

> 2 - ముషంపల్లిలో కేటీఆర్

## ఇన్‌చార్జ్ వద్దని..

### ఎంపీ నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా తప్పకున్న సీఎం, డిప్యూటీ సీఎం

- ఓడిపోతే అసలుకే ఎసరు వస్తుందని ముందు జాగ్రత్త?
- తాజా మార్పుల్లో రేవంత్, భట్టి వ్యూహాత్మక అడుగులు
- సికింద్రాబాద్ ఇన్‌చార్జిగా కోమటిరెడ్డిని ఇరికించి చెక్
- కాంగ్రెస్ పరిణామాలపై పార్టీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తాము ఇన్‌చార్జీలుగా కొనసాగుతున్న పార్లమెంట్ నియోజకవర్గాల బాధ్యతల నుంచి తప్పుకోవడం కాంగ్రెస్ పార్టీలో హాట్‌టాపిక్‌గా మారింది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కాస్త అటు, ఇటు అయితే తమ పదవులకే ఎసరు వస్తుందన్న భయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సికింద్రాబాద్ ఇన్‌చార్జిగా వ్యూహాత్మకంగా ఇరికించడంలోనూ సీఎం, డిప్యూటీ సీఎం కృతకృత్యులైనట్టు పార్టీ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. వాస్తవానికి మూడు నెలల కిందట ఇన్‌చార్జీలను నియమించినప్పుడు భువనగిరి నియోజకవర్గ బాధ్యతలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అప్పగించారు. అక్కడ ఆయన సిట్టింగ్ ఎంపీగా ఉన్నందున దానిని సరైన నిర్ణయంగానే భావించారు. అయితే, తాజా నియామకాల్లో వెంకట్‌రెడ్డికి బదులుగా భువనగిరి ఇన్‌చార్జిగా ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డిని నియమించడం ఒక పథకం ప్రకారం జరిగినట్టుగా పార్టీలో చర్చ జరుగుతున్నది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, మెజార్టీ > 10వ పేజీలో



### కర్ణాటకలో సీఎం మార్పు?

- సిద్ధు, డీకే పరోక్ష సంకేతాలు
- సీఎంగా కొనసాగాలంటే భారీ మెజార్టీ ఇవ్వండి!
- అప్పుడెవరూ టచ్ చేయలేరు
- సీఎంగా ఉండాల్నా? వద్దా?
- వరుణ సభలో సిద్ధరామయ్య
- 'మీ కోరిక' అబద్ధం కాబోదు
- అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను చూసే కాంగ్రెస్‌ను గెలిపించారు > 7
- మండ్య సభలో డీకే వ్యాఖ్యలు



> 7

### అన్నిట్లో జోక్యం వద్దు

- దేశ భద్రత, ఆర్థిక నేరాలపైనే దృష్టిపెట్టాలి
- తనిఖీ అధికారాలు, వ్యక్తిగత గోప్యతా హక్కుల మధ్య సమతుల్యత అవసరం
- కేంద్ర దర్యాప్తు సంస్థలకు సీజేఐ సూచన



### పీడించే సంస్థ ఈడీ

- విలువలకు తిలోదకాలిచ్చేసిన దర్యాప్తు సంస్థ
- దాని ధోరణి సామ్రాజ్యాధినేతలా మారింది
- కోర్టులో ఇచ్చిన మాటకు ఈడీ కట్టుబడలేదు
- దర్యాప్తు విధానం టామ్ అండ్ జెర్రీలా ఉన్నది
- దర్యాప్తునకు సహకరించినా అరెస్టు చేశారు
- కవిత కేసులో అభిషేక్ మను సింఘ్వీ వాదనలు
- బెయిల్‌పై విచారణ 4వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: ఈడీ ఓ సామ్రాజ్యాధినేతగా వ్యవహరిస్తున్నదని, తనకు సూపర్‌పవర్ ఉన్నట్టుగా భావిస్తున్నదని, విలువలకు వలువలు లేకుండా చేసిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ పేర్కొన్నారు. రౌస్ ఎవెన్యూ కోర్టులో సోమవారం కవిత బెయిల్ పిటిషన్‌పై జరిగిన విచారణలో ఆమె తరఫున సింఘ్వీతోపాటు నితీశ్ రాణా వాదనలు వినిపించారు. దేశం, న్యాయస్థానాలు, రాజ్యాంగాలకు అతీతంగా ఈడీ వ్యవహరిస్తున్నదని చెప్పారు. ఒక కట్టుబాటు, కోర్టులకు ఇచ్చిన మాటకు విలువ ఇవ్వడం వంటివి ఈడీకి తెలియదని అన్నారు. విలువలకు తిలోదకాలిచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టులో > 10వ పేజీలో

## బీజేపీకి 'నో ఎంట్రీ'!

- ప్రచారానికి మా గ్రామాల్లోకి రావొద్దు.. పంజాబ్‌లోని పల్లెల్లో బోర్డుల ఏర్పాటు
- బీజేపీకి అధికారమిస్తే నల్లచట్టాలు మళ్లీ తెస్తారని రైతులు, గ్రామస్థుల ఆందోళన

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో వివిధ పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అయితే, పంజాబ్‌లోని పలు గ్రామాల్లో ప్రచారానికి వెళ్తున్న బీజేపీ నేతలకు వింత పరిస్థితులు ఎదురవుతున్నాయి. తమ గ్రామాల్లోకి బీజేపీ > 7వ పేజీలో

### దేశవ్యాప్తంగా జనపంచాయత్‌లు

బీజేపీ విధానాలను ఎండగట్టేందుకు.. ఇదే సమయంలో ప్రజామద్దతు కూడగట్టేందుకు దేశవ్యాప్తంగా జన పంచాయత్‌లు నిర్వహిస్తున్నాం. పంజాబ్‌లో మే 21న దీన్ని చేపడుతాం.

- దర్శన్ పాల్, ఎస్కేఎం నాయకుడు




NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| | | |
| --- | --- | --- |
| 12 గుడ్ల రిటైల్ ధర ₹ 51 | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 127 | డ్రస్స్‌డ్ స్కిన్‌తో కిలో 216 |
| | రిటైల్ లైవ్ బర్డ్ కిలో 149 | స్కిన్‌లెస్ కిలో 246 |

Conditions Apply.